ఉమ్మడి కూటమి 'టీడీపీ' అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - నరసన్నపేట : రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో నరసన్నపేట నియోజకవర్గ ఉమ్మడి కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బగ్గు రమణమూర్తిని, శ్రీకాకుళం ఎం.పిగా పోటీ చేస్తున్న కింజరాపు రామ్మోహన్ నాయుడును రెండు ఓట్లు సైకిల్ గుర్తులపై వేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని ఎస్.సి మోర్చా రాష్ట్ర ప్రతినిధి, అడ్వకేట్, డి.రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన మండలంలో కంబకాయ, కరగాం, పెద్ద కరగాం, నారాయణ వలస గ్రామాల్లో టిడిపి అభ్యర్థుల కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమ ంలో కంబకాయ, కరగాం మాజీ సర్పంచ్‌లు, పాగోటి ఉమామహేశ్వరి, శ్రీరాములు, గ్రామస్థులు, పాగోటి అప్పలనాయుడు, శెట్టి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఐదేళ్లల్లో అభివృద్ధి చేసి చూపించా..

మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - మందస : వైఎస్ జగన్మోహనరెడ్డి తనకు ఒక్క చాన్స్ ఇచ్చి ఎమ్మెల్యేగా, మంత్రిగా పదవి కట్టబెట్టడంతో పలాస నియోజకవర్గంలో ఐదేళ్ల కాలంలో అభివృద్ధి చేసి చూపించానని మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి ప్రజలకు సేవలు అందిస్తామని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖా మంత్రి, పలాస వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం మండలంలో బైరిసా రంగపురం, బాలిగాం, హరిపురం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. టీడీపీ నాయకుల ప్రచారం చేస్తున్న బూటకపు హామీలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా హయాంలో మందస రోడ్డు విస్తరణ పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దామని అన్నారు. గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. ఉద్దాన ప్రాంతంలో రోడ్డు సౌకర్యం కల్పించామన్నారు. నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వాసుపత్రులు, పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కారానికి సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి రైతు భరోసా, సచివాలయం, హెల్త్ సెంటర్ల భవనాలు సైతం నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి డొక్కరి దానయ్య, జెడ్‌పిటిసి సవర చంద్రమ్మ, అగ్గున సూర్యరావు, పాల్గొన్నారు.

ఇంటింటా వైసీపీ నేతలు ప్రచారం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణంలోని జగనన్న కాలనీలో బుధవారం స్థానిక ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు వైసీపీ అభ్యర్థి పిరియా విజయ తరపున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జగనన్న కాలనీలోని మహిళలను కలిసి ముఖ్యమంత్రిగా జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రస్తుత సంక్షేమ పథకాలు ఆగిపోకుండా నిరంతరం కొనసాగాలంటే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. అందుకోసం ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసుతో పాటు ఎంపీటీసీ పొడుగు కామేష్, ఈపరి రవి, ఆట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణల జోలికి వెళ్ళకండి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బుధవారం రూరల్ ఎస్సై లక్ష్మణ్ తన సిబ్బందితో కలసి మండలంలో బూర్జపాడు, డొంకూరు గ్రామాల్లో పర్యటించి ప్రజలను చైతన్య పరిచారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు లోనై గ్రామాల్లో ఘర్షణ వాతావరణం తయారు చేయవద్దని హితవు పలికారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రతీ ఒక్కరు సహకరించాలని, శాంతి బద్రతలకు విఘాతం కల్గేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎన్నికలప్పుడు చోటు చేసుకునే తగాయిదాల వల్ల యువత భవిష్యత్ ఇబ్బందికరంగా మారుతుందని, పెద్ద వారిలో మనస్పర్థలు పెరుగుతాయని, అటు వంటి పరిస్థితులు లేకుండా అంతా సామ రస్యంగా ఉంటూ ఓటు వినియోగించుకోవాలని అన్నారు.

ప్రశాంతంగా ఈసెట్

విశాలాంధ్ర - ఎచ్చర్ల : పాలిటెక్నిక్ డిప్లమా పూర్తి ఇంజనీరింగ్ కోర్సుల్లో నేరుగా రెండో సంవత్సరంలోకి ప్రవేశానికి ఏపీ ఈసెట్ 2024 జరిగింది శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల, ఐటమ్ (టెక్కలి) కోర్ టెక్నాలజీస్ నర్సన్నపేట కేంద్రాల్లో ఈ పరీక్ష రెండు స్విఫ్ట్‌లో జరిగింది శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాలలో రెండు షిఫ్ట్ లో కలిపి 200 కు 189 మంది శ్రీ వెంకటేశ్వర్లు 200కు 193 మంది హాజరయ్యారు అనంతపురం ఆధ్వర్యంలో ఈసెట్ జరిగింది.

సామాన్యులను సమస్యలలో నెట్టేశారు : ఎంపీ రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర - మెళియాపుట్టి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో పాదయాత్రలో చేసిన వాగ్దానాలను మరిచి నేడు రాష్ట్రంలో విద్యుత్తు, రవాణా, ధరల పెరుగుదల తదితర వాటితో సామాన్య ప్రజలకు సమస్యల ఊబిలో నెట్టేశారని శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవింద రావు బుధవారం నాడు హిరమండలం మండలం గొట్ట గ్రామం దగ్గర నుండి మెలియాపుట్టి మండలం గొప్పిలి వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెలియాపుట్టి మండల కేంద్రంలో మూడు రోడ్ల కూడలి వద్ద ఎంపీ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ తన సొంత తల్లిని, చెల్లిని ఇంటి నుంచి బయటకు తరిమిన వాడికి సామాన్యుల సమస్యలు ఓ లెక్కని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పేదొకటి చేసేది ఇంకొకటి అని దుయ్యబట్టారు. ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో దేశం, జనసేన పార్టీ నాయకులు చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌తో కూటమి ఏర్పడిందని, భవిష్యత్తులో ఈ కూటమి ద్వారా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. వైకాపా ఎమ్మెల్యే ఈ నియోజకవర్గంలో ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే పని చేసిందేమిలేదన్నారు. పాతపట్నం నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా ఉన్న మామిడి గోవిందరావును, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కూటమికి సంబంధించిన ప్రభుత్వం వచ్చిన వెంటనే నియోజక వర్గ అభివృద్ధితోపాటు రైతులకు లిఫ్ట్ ఇరిగేషన్, యువతకు ప్లే గ్రౌండ్ అభివృద్ధి, ప్రజా ఆమోదమైన పనులు చేపట్టడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామి నిచ్చారు. మరోసారి తనకు ఎంపీగా, ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావులకు సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కూటమి అభ్యర్థులైన ఎంపీ రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి ఎంజీఆర్ లకు గ్రామ గ్రామాన ప్రజలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ ర్యాలీలో అభ్యర్థులతో పాటు బీజేపీ, జనసేన, దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ కులు, మహిళలు, ప్రజలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు అండగా వైసీపీ ప్రభుత్వం

- కోర్టు ప్రాంగణంలో నూతన భవనాల నిర్మాణాలకు కృషి
- ఏపీ శాసన సభాపతి స్థానిక వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేసిందని ఏపీ శాసన సభాపతి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం స్పష్టం చేశారు. బుధవారం స్థానిక న్యాయస్థానంలో బార్ అసోసియేషన్ సభ్యులను సభాపతి కలసి, తనను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు న్యాయ వాదులంతా సహకరించాలని కోరారు. గతంలో తాను ఆమదాల వలస నియోజకవ ర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన రోజుల్లో ఆమదాలవలస పట్టణంలో కోర్టు ఏర్పాటుకు కృషి చేసానన్నారు. అప్పట్లో నిర్మించిన శిథిలమైన భవనాల స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. 45 సంవత్సరాల తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో న్యా యవాదులంతా అండగా నిలిచిన విష యాన్ని గుర్తు చేశారు. న్యాయస్థానంలో ఉన్న పలు సమస్య లను మౌలిక సదు పాయాల కల్పనకు అవసరమయ్యే పలు అంశాలను తమ్మినేని దృష్టికి న్యాయవా దులు తీసుకొచ్చారు. వాటి పరిష్కారాని కి చిత్తశుద్ధితో కృషి చేస్తానని తమ్మినేని సీతారాం హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ జెకె వెంక బాబు, తదిత రులు పాల్గొన్నారు.

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

విశాలాంధ్ర - పలాస : ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులకు బదిలీలు, ఉద్యోగ విరమణలు సర్వసాధారణమని, విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (1104) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వి.గోపాలరావు అన్నారు. బుధవారం కాశీబుగ్గ ప్రైవేటు కళ్యాణ మండపంలో పలాస విద్యుత్ శాఖ కార్యాల యంలో జూనియర్ అకౌంటెంట్ అధికారిగా పని చేస్తున్న మాధవరావు ఉద్యోగ విరమణ చేపట్టారు. ఆయన దంపతులకు విద్యుత్ శాఖాధికారులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ మాధవరావు సేవలు మరువలేని కొనియాడారు. అనంతరం మాధవరావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందడం ఆనందనంగా ఉన్నప్పటికీ ఎన్నో ఏళ్లుగా సేవలు అందించిన విద్యుత్ శాఖ ఉద్యోగాన్ని విడిచి పెట్టి రావడం బాధగా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి రాజేశ్వరరావు, రాష్ట్ర కమ్యూనికేషన్ కార్యదర్శి ఎం.ప్రభాకరరావు, శ్రీకాకుళం సీనియర్ అకౌంటెంట్ అధికారి తాతాచార్యులు, పలాస ఈఈ జి.ప్రసాద్, డి.ఈ క్రిష్ణమూర్తి, పలాస మండల కార్యదర్శి గార రాజారావు, ఎఈలు నాగభూషణరావు, వివేకానంద, విద్యుత్ శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాబు సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరాలు

మండల తెలుగుదేశం నాయకులు

విశాలాంధ్ర - కవిటి : బాబు సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరాలు అని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. ఈ మేరకు బుధవారం పెద్ద ఎర్రగోవిందపుట్టుగ, చిన్న ఎర్రగోవిందపుట్టుగ తది తర గ్రామాల్లో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఈవీఎం మెషిన్ తో ఓటు వేసే ప్రక్రియపై ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి లేక ప్రజలు అల్లడిపోతున్నారని అన్నారు.అన్నివర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నది చంద్రన్న పాలన ఎపుడొస్తాదా,పాలన లో సంక్షేమం అభివృద్ధి ఈ రాష్ట్రానికి అందిస్తాడని ప్రజలు నమ్మకం తో ఉన్నారని అన్నారు. ప్రస్తుతం మన దౌర్భాగ్యం వలన ఒక్క సారీ అవకాసం ఇవ్వండి అడిగితే ఇచ్చినందుకు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడెప్పుడా ఇంటికి సాగనంపుదామని రాష్ట్ర ప్రజలు ఎదురుచూసే రోజులు వచ్చాయని అన్నారు. మీకున్న ఓటుతో బుద్ధి చెప్పి వైసీపీని బంగాళాఖాతంలో కలపాలని దుయ్య బట్టారు. ఈ రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసి జలగలా పీడిస్తున్న జగన్మోహన్ రెడ్డిని తుప్పుపట్టే విధంగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే మన ప్రియతమ నాయకుడు చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు,ఎమ్మెల్యే అభ్యర్థి బెందాళం అశోక్‌ను గెలిపించుకొని రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు బెందాళం రమేష్, బెందాళం తిరుమల రావు, ఆరంగి మధు, ఎర్ర దుర్యోధన, ఎర్ర బాసు ప్రధాన్, ఆరంగి రాజు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన తలసేమియా వారోత్సవాలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రపంచ తలసేమియా రోజును పురస్కరించుకొని గత వారం రోజులుగా ఇండియన్ రెడ్ క్రాస్ శ్రీకాకుళం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న శ్యాంప్రసాద్ జనరల్ సెక్రటరీ హ్యూమన్ రైట్స్ మాట్లాడుతూ మానవ జన్మ, సేవ చెయ్యటానికేనని, అందుకు రెడ్ క్రాస్ ని స్ఫూర్తిగా తీసుకో వాలన్నారు. విశిష్ట అతిధి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలను ప్రతీ నిత్యం చూసు_న్నామని, నిరంతర సేవలో నిమగ్నమవ్వటం ఒక్క రెడ్ క్రాస్కె సొంతమన్నారు. ఇందులో భాగంగా ఈ రోజు బ్లడ్ బ్యాంకు ఆవరణలో తలపెట్టిన రక్తదాన శిబిరానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారన్నారు. తలసేమియా పిల్లలకు పౌష్టికాహార కిట్లను, డ్రై ఫ్రూట్స్ కిట్లను సుమారు ఏభై మందికి అందించామని, అలాగే తలసేమియా తో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా రక్త నిల్వలను అందించామన్నారు. ఆడవారికి సంబంధించి ప్రత్యేక కిట్లను, రిమ్స్ ప్రభుత్వ వైద్య శాలలో రోగుల కుటుంబ సభ్యులకు సుమారు ఆరు వందల మందికి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కాప్స్ ను, ఆహార పొట్లాలను, మజ్జిక ప్యాకెట్లను, అందజేశామని రెడ్ క్రాస్ సేవలను ప్రతీ ఒక్కరూ వినియోగించు కోవా లని, రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్ మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జెసి రజనీ కాంతారావు, ట్రెజరర్ కె.దుర్గ శ్రీనివాస్, సెక్రటరీ బి.మల్లేశ్వర రావు, తదితర రెడ్ క్రాస్ ప్రతినిధులు ఉన్నారు.

ఎన్ఈఆర్ ఉపాధి హామీ వేతనదారులతో సమావేశం

విశాలాంధ్ర - రణస్థలం : టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడిగా కూటమి అభ్యర్థి నడుకుదిటి ఈశ్వరరావు రణస్థలం మండలం, ఉప్పీ వలస గ్రామంలో పెద్ద చెరువు దగ్గర జాతీయ గ్రామీణ ఉపాధిహామీ వేతన దారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఈఆర్ మాట్లాడుతూ మహా కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 నుంచి 50 ఏళ్ళ లోపు వారికి నెలకు రూ.1500లు, 50 ఏళ్ళు దాటిన వారికి నెలకు పింఛన్ రూ.4వేలు, అవ్వ తాతలకు రూ.4వేల పింఛన్, దివ్యంగులకు రూ.6వేల పింఛన్, ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగులకు నెలకు రూ.3వేల భృతి ఇస్తారని అన్నారు. ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో పొందు పరిచారన్నారు.మీ యొక్క అమూల్యమైన ఓటుని ఎచ్చెర్ల నియోజవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా ఈశ్వరరావు నడుకుదిటి కమలం గుర్తు 1వ నెంబరు, విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు సైకిల్‌లి గుర్తు 1వ నెంబరు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా శ్రేయస్సే వైసీపీ అజెండా : వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి,జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ

విశాలాంధ్ర - కవిటి : ప్రజా శ్రేయస్సే వైసిపి అజెండా అని ఇచ్ఛాపురం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ అన్నారు. ఈ మేరకు బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కవిటి మేజర్ పంచాయతీలో గల యర్ర గోవింధపుట్టుగ, పెద్ద మెళియాపుట్టుగ, డొంకపుట్టుగ, పెద్ద పోడియవీధి, తోత్తిడిపుట్టుగ గ్రామాల్లో ఇంటింటి ఎన్నికలు ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో ప్రజలు విజయ కు బ్రహ్మరథం పట్టారు. తేదేపా హాయం లో జన్మభూమి కమిటీలు పేరుతో ప్రజలు మోసం చేసిన పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆమె అన్నారు.మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేసి మాట తప్పకుండా నవరత్నాలు శతశాతం అందించారని అన్నారు. సంక్షేమం పాలన అందించిన వైసీపీని మే 13వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి మరొక్కసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డినీ,ఎమ్మెల్యే గా పిరియా విజయ ను ఎంపిగా పేడాడ తిలక్ ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మన్ రావు, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ,స్వచ్ఛభారత్ కార్పోరేషన్ డైరెక్టర్ కృష్ణ రౌలో,మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఎంపీటీసీలు పూడి నీలచలం,అలిగి హేమలత ధర్మారావు, మానెక శంకర్ ప్రాధాన్,భార్ల నాగభూషణం, వైయస్ రమణ, పిరియా కృష్ణారావు, దుద్ది సతీష్, దుర్యోధన, జన్ని లోకనాథం, మొగిలిపురి సీతాలు, మానెక మాధవరావు, మానెక దీనబంధు, తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, (TV) DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India & Anr.)

Name and address of candidate : **Duvvada Srinivas, S/o.Late Krishna Murty, 1-291, Venkateswara Colony, Tekkali Post, Tekkali town & Mandal, Srikakulam Dist, A.P. - 532201.**

Name of Political Party : **YUVAJANA SHRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**

(Independent candidates should write ''Independent'' here)

Name of Election : **GENERAL ELECTIONS HOM/ APLA - 2024.**

Name of Constituency : **03 - TEKKALI ASSEMBLY CONSTITUENCY.**

I, DUVVADA SRINIVAS (Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

	Pending criminal cases		Details about cases of conviction for criminal offences		
Sl. No.	Name of Court	Case No.and Status of case	Section(s) of Acts Concerned and brief description of offense(s)	Name of Court & Date (s) of order (s)	Description of Offense (s) & punishment imposed
1	Before The Hon'ble Asst. Sessions Judge Court, Tekkali	Cr.No.12/11 Numbered as S.C. No.124/2018, pending with Naupada Police Station, Santhabommali Mandal, Srikakulam Dist. Status of Case : For Framing of Charges	Sec. 147, 148, 307, 332, 353, 120-B, r/w sec.149 IPC. Sec.3&5 of PDP Act. and Under Sec.7(1) (d) of Criminal Amendment Act.	Not Applicable	Not Applicable
2	Before The Hon'ble Asst. Sessions Judge Court, Tekkali	Cr.No.4/11 Numbered as S.C. No.82/2019, pending with Santhabommali Police Station, Santhabommali Mandal, Srikakulam Dist. Status of Case: For Framing of Charges.	Sec. 147, 148, 353, 341, 506, 120-B, 307 IPC r/w. Sec.149 IPC. Sec.3&5 of PDP Act. And Under Sec. 7(1) (d) of Criminal Amendment Act.	Not Applicable	Not Applicable
3	Before The Hon'ble Asst. Sessions Judge Court, Tekkali	Cr.No.16/11 Numbered as S.C. No.24/2020, pending with Naupada Police Station, Santhabommali Mandal, Srikakulam Dist. Status of Case: For Framing of Charges.	Sec. 147, 148, 188, 307, 332, 353, 120-B, 435, 436 r/w Sec.149 IPC. Sec.3 of PDP Act.	Not Applicable	Not Applicable
4	Before The Hon'ble Judicial First Class Magistrate Court, Kotabommali	Cr.No.17/11 Numbered as P.R.C.No.. 11/2017, pending with Naupada Police Station, Santhabommali Mandal, Srikakulam Dist. Status of Case: For committal to the sessions court.	Sec. 147, 148, 188, 307, 332, 353, IPC, r/w sec.149 IPC Sec.3 of PDP Act.	Not Applicable	Not Applicable
5	Before the Subdivisional Magistrate, Parlakhimidi, Gajapathi Dist, Odisha.	2(c) C.C.No.9/10 pending with Mines Office, Parlakhimidi, Gajapathi Dist, Odisha.	Under Sec.22 of M.M (D&R) Act.1957 & rule 68-1 (ii) OMMC, Rule 2004.	Not Applicable	Not Applicable
6	Special Judge Vigilance, Berhampur, Gajapathi Dist, Odisha	G.R.No.37/12 of Vigilance Berhampur.	Under Sec.13(2) r/w 13(1) P.C. Act. And Sec. 420, 468, 120-B IPC.	Not Applicable	Not Applicable

In the case of election of Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

SD/- DUVVADA SRINIVAS
TEKKALI ASSEMBLY CONTITUENCY -03

టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర - మందస : మండలంలో కొత్తపల్లి, గోపాలపురం, శ్రీనివాసపురం గ్రామాల్లో టీడీపీ పలాస ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీషా ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్లుగా ఒక్క చుక్క నీరైన సునాముది కాలువ ద్వారా ఇవ్వలేని ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకోవడం హాస్యస్పదంగా ఉందన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే మూలిపాడు గ్రామానికి చెందిన పలువురు టీడీపీలో చేరారు. వీరికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తెంబ దమయంతి, టి.హరిశ్చంద్ర, శాంతి, బి.మోహన రావు, లండ అప్పన్న, వై.బైరాగి, పిట్ట పాపారావు, తెంబ పరమేశ్వరరావు, సంతోష్, జయరామ్, టి.క్రాంతి, ఎస్.నవీన్‌లు పాల్గొన్నారు.

నా భర్తను ఆదరించండి : సీదిరి శ్రీదేవి

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ రోటరీనగర్‌లో బుధవారం మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులతో రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీమణి సీదిరి శ్రీదేవి పద్మశాలి సంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా భర్త మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును రానున్న ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించారని, మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పలాస ఎమ్మెల్యేగా డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఎం.పి పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎం.శివ, పలాస ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, వైస్‌చైర్మన్ బొర బుజ్జి, బొర చంద్రకళ, సనపల సింహాచలం, ఆర్.శంకరరావు, ఎం.వరసత్యన్నారాయణ, ఎం.ప్రభాకరరావు, నాగులు పాల్గొన్నారు.

వంశదార నది గుమ్మిలో మునిగి బాలిక మృతి...

విశాలాంధ్ర - హిరమండలం : వంశధార నదిలో ని గుమ్మి లో మునిగి బాలికబుధవారంఉదయం మృతి చెందిందని ఎస్సై జి నారాయణ స్వామి విలేకరుకు తెలిపారు. పాతహిర మండలం కుమ్మరి వీధికి చెందిన బాల మాధురి(15) ప్రమాదవాసత్తు వంశధార నది లోని గుమ్మి లో మునిగి చనిపోయిందని ఎస్సై జి నారాయణ స్వామి తెలిపారు. ప్రతీ రోజు తల్లి కుమ్మరి తులసమ్మ తో కలిసి మృతురాలు స్నానానికి నదికి వెళ్ళేది. అయితే బుధవారం ఉదయం స్నేహితులు తో కలిసి స్నానానికి వెళ్లి గుమ్మి లో మునిగి పోవడంతో స్నేహితులు కేకలు వేయగా నదిలో ఉన్న స్థానికులు వచ్చి బాలిక ను తీశారు అప్పటి కే మృతి చెందిందని కేసు నమోదు చేసి శవపంచనామా కై పాతపట్నం ఏరియా ఆసుపత్రి కి తరలించి నట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన బాలిక తల్లి దండ్రులు కుమ్మరి సింహాద్రి మెకానిక్ గా తల్లి తులసమ్మ గృహిణి. శోక సంద్రం గా పాతహిర మండలం కన్నీరు మున్నీరు తోటి ప్రజానీకం విద్యార్థులు విలపిస్తున్నారు. బాలిక 9 వ తరగతి పరీక్షలు వ్రాసింది వేసవి సెలవులు కావడం తో నదిలో స్నానం నకు వెళ్లి మృతి చెందింది.

టీడీపీలో చేరిన 'తామరాపల్లి' వైసీపీ మద్ధతు కుటుంబాలు

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలో తామరాపల్లి గ్రామానికి చెందిన శ్రీశైన సామాజిక వర్గానికి చెందిన వైసిపి మద్దతు కుటుంబ సభ్యులు బుధవారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పోలాకి మండలం మబగాం గ్రామంలో ఉమ్మడి కూటమి టిడిపి అభ్యర్థి, బగ్గు రమణమూర్తి స్వగృహంలో కోల సింహాచలం, ఉమ్మడి నరేంద్ర, కోల రామరాజు, వీధి అసిరినాయుడు, కోల సంతోష్‌కుమార్, పాలబోయిన అప్పయ్య తదితరులు మబగాం గ్రామానికి చెందిన పి.రమణ, హడ్కో కాలనీకి చెందిన దంత శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే అభ్యర్థి, రమణమూర్తి టిడిపి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీశైన సామాజిక వర్గానికి ఆది నుండి టిడిపి ప్రభుత్వం హాయాంలో అభివృద్ధి జరిగిందని, భవిష్యత్తులో మరింత ఉన్నతంగా గౌరవించి, శ్రీశైనుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాయ రవి తదితరులు పాల్గొన్నారు.

నా సతీమణికు ఒక్క అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ రోటరీనగర్‌లో బుధవారం మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులతో పలాస టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీషాకు ఒక్క అవకాశం కల్పించాలని టీడీపీ పలాస నియోజకవర్గ సమన్వయ కర్త యార్లగడ్డ వెంకన్నచౌదరి కోరారు. బుధవారం పద్మశాలి సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సతీమణి గౌతు శిరీషాకు రానున్న ఎన్నికల్లో ఆదరించాలని, పద్మశాలి సంఘానికి మా వంతుగా నిరంతరం అండదండలు అందిస్తామన్నారు. మీ ప్రాంత అభివృద్ధి కృషి చేస్తామన్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ పలాస ఎమ్మెల్యే అభ్యర్థి శిరీషా, ఎం.పి రామ్మోహనాయుడులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎం.శివ, సంఘం సభ్యులు ఆర్.శంకరరావు, ఎం.వరసత్యన్నారాయణ, ఎం.ప్రభాకరరావు, నాగులు, టీడీపీ నాయకులు వజ్జ బాబూరావు, దువ్వాడ శ్రీకాంత్, టంకాల రవిశంకర్ గుప్తా, జోగ మల్లీ,లొడగల కామేశ్వరరావు, పైల చక్రధర్, ఎం.నాని, బి.నాగరాజు, ఎస్.నవీన్‌లు పాల్గొన్నారు.

నీరాజనాలతో రెడ్డి శాంతి రోడ్ షో...

విశాలాంధ్ర - హిరమండలం : అడుగడుగునా పాతపట్నం నియోజకవర్గవైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి రోడ్ షో మండలంలోని పాత హిర మండలం నుంచి న్యూ బ్యారేజ్ సెంటర్ సుబలయ, గొట్ట, భగీరథ పురం, ఎంఎల్‌పురం, ఫింద్రువాడ, అంబావిల్లి, రెల్లి వలస, కిట్టాలపాడు, గ్రామాల మీదుగా బుధవారం సాయింత్రం రోడ్ షో జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రజానీకం వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి ని పూల మాలలు, శాలువా లతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వలనే సాధ్యమని మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి నే ముఖ్య మంత్రి గా చేయాలని పిలుపు నిచ్చారు. పాతపట్నం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా నేను పోటీ చేయుచున్నాను, శ్రీకాకుళం వైసీపీ ఎంపీ అభ్యర్థి గా పేరాడ తిలక్ పోటీ చేయుచున్నారు మా ఇరువురు కి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని రెడ్డి శాంతి కోరారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

పలాసలో భూకబ్జాలు పెరిగిపోయాయి

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధి కంటే భూకబ్జాలు పెరిగి పోయాయని కాంగ్రెస్ పార్టీ పలాస ఎమ్మెల్యే అభ్యర్థి మజ్జి త్రినాద్ బాబు అన్నారు. బుధవారం పలాస కాశీబుగ్గ మున్సి పాలిటీ పరిధిలో కాశీబుగ్గ, మందస పట్టణ ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, 10 రోజులకు ఒకసారైనా తాగునీరు సరఫరా చేయక పోవడం దారుణమని అన్నారు. తనకు ఒక్క అవకాశమిస్తే పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీతో పాటు పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న సమ స్యలను పరిష్కరిస్తామన్నారు. గిరిజన గ్రామాల్లో కనీస వసతులు కూడా కల్పించలేదన్నారు. రానున్న ఎన్నికల్లో పలాస ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి మజ్జి త్రినాద్‌బాబు, పార్లమెంటు అభ్యర్థి పేరాడ పరమేశ్వరరావు హస్తం గుర్తుపై ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొర్ల హేమారావు చౌదరి, విశ్వనాథం, బాబూరావు, గణపతి, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి

విశాలాంధ్ర - గార : కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సతీమణి స్వాతి శంకర్ కోరారు. గార మండలం శ్రీకూర్మంలో ఎం. ప్రభాకరరావు, వి.ఎస్.గిరి, కైబాడి రాజు, గోర సురేష్, కోరాడ వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగళం, బాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి గొండు స్వాతి శంకర్ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ గత అయిదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందలేదు గాని అప్పులు పెరిగాయన్నారు. చెప్పుకోవడానికి రాజధానిని లేకుండా చేసి, రాజధాని భూములను మాత్రం తాకట్టు పెట్టారని విమర్శించారు. మరోసారి వైసీపీ నేతల మాటలు నమ్మి ఓటస్తే మరీ మిగిలేదేమి ఉండబోదని హెచ్చరించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఎన్డియే కూటమిని ఆదరించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో రామ్మోహన్ నాయుడు, గొండు శంకర్లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలిటెక్ ఫలితాల్లో 'శ్రీ జ్ఞానజ్యోతి' విద్యార్థులు ప్రభంజనం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక మారుతీ నగర్-2వ వీధిలో వున్న శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌కు చెందిన విద్యార్థులు పాలిటెక్నికల్ ఫలితాల్లో స్టేట్ ర్యాంక్‌లు సాధించి, ప్రభంజనం సృష్టించారు. స్కూల్‌కు చెందిన గొల్లంగి అరవింద్ స్టేట్ ర్యాంక్-112 సాధించగా, కురిమిని హేమ సుందం రెడ్డి-612, పట్నాన నాగేంద్ర-642, పల్ల రవివర్మ-852 ర్యాంకులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం, బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ, పాగోటి లక్ష్మీ, స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియచేశారు.

వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - పలాస : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఎంపీ అభ్యర్థిగా తిలక్ ను గెలిపించాలని 11వ వార్డు కౌన్సిలర్ దుర్గా శంకర్ పండా అన్నారు. బుధవారం రాజన్న యువసేన ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు మహిళలకు వృద్ధులకు పిల్లలకు అన్ని వర్గాల వారికి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించిన ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని మరొకసారి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి ఈ రాష్ట్ర అభివృద్ధికి ప్రజ లంతా కలిసికట్టుగా వ్యవహరించాలని కోరారు. ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో మల్లా రవికుమార్, సురేంద్ర నారాయణ త్యాడి, బూత్ కన్వీనర్ కోటి, శంకర్ పాణిగ్రహి, సతీష్, సురేష్, ఉదయ్, పెంట త్యాడి, విజయ కుమార్ పండా, బాబురావు తృది, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను ఇంటికి పంపించడమే లక్ష్యం

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డిని గద్దె దించి రానున్న ఎన్నికల్లో ఇంటికి పంపించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని టీడీపీ మహిళా నాయకురాలు కావలి గ్రీష్మా అన్నారు. బుధవారం పలాస టీడీపీ కార్యాలయంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీకు పూర్తి మద్దతు పలికారు. అనంతరం జరిగిన దళితుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో దళితులకు తీవ్రం అన్యాయం జరిగిందన్నారు. ఎక్కడ చూసినా దళితులపై దాడులు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ అభ్యర్థులను గెలుపించడమే తమ ధ్యేయమన్నారు. పలాస ఎమ్మెల్యే అభ్యర్థిగా గౌతు శిరీషాను పలాస నియోజకవర్గంలో గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. కార్య క్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు మీల జోగారావు, బోసు బాబు, బోనెల బైరాగి, రాజారావు, టి.పాపారావు, పి.మల్లేసు, పి.హరి, రాజారావు, ప్రసాద్, శివ, ప్రసాద్‌కుమార్, బోనెల రాజు, శివయ్య, ధర్మప్రసాద్, అప్పలస్వామి, శంకర్‌లు పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : మండలంలో డొంకూరు గ్రామానికి చెందిన పలువురు యువకులు జనసేన పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేయడానికి సిద్ధ పడి బుధవారం ఆ పార్టీలో చేరారు. పార్టీ నియోజవర్గ కార్యాల యంలో జనసేన పార్టీ సమన్వయకర్త దాసరి రాజు, ఆ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తిప్పన దుర్యోధన రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిన యువతను వారు సాదరంగా ఆహ్వానించి కండువాలు కప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ రోకళ్ల భాస్కరరావు, మణి,ఎన్ రఘు, బన్నీ,గోవింద్, క్రాంతి, నవీన్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ, తెలుగుదేశం, జనసేన కూటమిని ఓడించండి

బిజెపితో కుమ్మక్కైన వైయస్సార్ సిపిని ఎండగట్టి, తిరస్కరించండి

సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కమిటీ కార్యదర్శి తాండ్ర ప్రకాష్ పిలుపు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : రాష్ట్రంలో జరగనున్న లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో ప్రజలు ఆలోచన చేసి సరైన నిర్ణయాన్ని తీసుకోవాలని ఈ ఎన్నికల్లో విప్లవ, ప్రజాస్వామిక, పోరాటశక్తులను బల పరచాలని సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కమిటీ కార్యదర్శి తాండ్ర ప్రకాష్ పిలుపు నిచ్చారు. ఎన్నికల పట్ల తమ పార్టీ వైఖరిని వివరించడానికి సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర, కోటబొమ్మాళి మండలం ఊడికలపాడు తదితర గ్రామాల్లో ఆయన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఆరెస్సెస్-బిజెపి ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు ప్రజలు సమాయత్తం కావాలని ఆయన కోరారు. బిజెపి, తెలుగుదేశం, జనసేన కూటమిని ఓడించాలనీ బిజెపితో కుమ్మక్కైన వైయస్సార్ సిపిని ఎండగట్టి, తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి నాయకత్వం లోని ఎన్డీఏ కూటమి పరిపాలన సాగిస్తోంది. మనువాద, కార్పొరేట్ అనుకూల ఎజెండాతో స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు సేవచేస్తూ, దేశంలోని సకల సంపదలను దోచిపెడుతోంది. దేశంలో ఆరెస్సెస్-బిజెపి మెజారిటీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ మతమైనారిటీలపై, దళితులపై, ఆదివాసీలపై, మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు సాగిస్తూ మనువాద ఫాసిస్టు పాలన సాగిస్తోంది. ఈ 10 ఏళ్ల వీరి పాలనలో ప్రజల కష్టాలు రెట్టింపయ్యాయి. మోడీ చెప్పిన అచ్ఛేదిన్ పెద్ద బూటకంగా రుజువైంది. దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, ఆత్మహత్యలు పెచ్చు పెరిగాయి అన్నారు. అన్ని నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని ఆయన వివరించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదల గోళ్ళూడగొట్టి మరీ వసూలు చేస్తున్న ప్రజల సొమ్మును, ప్రజల సంక్షేమానికి కాకుండా దేశ సంపన్నులకు దోచిా ఎడుతోందని ఆయన విమర్శించారు. ఆరెస్సెస్-బిజెపి పాలకులు ప్రభుత్వ యంత్రాంగ వ్యవస్థల న్నింటినీ తమ మనువాద భావజాలంతో నింపివేసారనీ కోర్టులను కూడా మనువాద ప్రభావంలోకి తెచ్చుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారనీ సామా జిక అసమానతలు, సాంఘిక అణచివేత, దోపిడీ పద్ధతులు తీవ్రంగా వున్న మనుస్మృతిలోని ధర్మాలను పున:ప్రతిష్ఠించి, కులవ్యవస్థను పూర్తిగా స్థిరీకరించి దేశాన్ని మధ్యయుగాల అంధకారంలోకి నెట్టి వేయడానికి పూనుకున్నారని ఆయన విమర్శించారు. మన రాష్ట్రంలో వైయస్సార్ సిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను వంచించింది. ప్రజలపై ఆస్తి పన్నులు, విద్యుత్ ఛార్జీలను భారీగా పెంచింది. చెత్తపన్నును వేసింది. ఇసుక, గనులు, ల్యాండ్ మాఫియాలను, భూకబ్జాలను మరింతగా పెంచింది. భూముల రీసర్వేను అస్థవ్యస్థంగా మార్చింది. దోపిడీ శక్తులకు అనుకూలించే భూమి టైటిల్ విధానాన్ని తీసుకువచ్చింది. రాష్ట్రంలో ఒక్క నీటిప్రాజెక్టునుగానీ, రోడ్డును గానీ నిర్మించలేదు. సచివాలయ ఉద్యోగాలు తప్ప, ఇతర ఏ ఉద్యోగాలను భర్తీ చేయలేదు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన అన్ని ప్రజావ్యతిరేక చర్యలకు బేషరుతుగా మద్దతునిచ్చిందనీ కేంద్రంతో ఘర్షణ పడకుండా లొంగుబాటు వైఖరిని ప్రదర్శించి, రాష్ట్రానికి ప్రత్యేక హెరీదా, విభజన హామీలను రాబట్టలేదని " ఆయన అన్నారు. "ఈ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా వున్న టిడిపి చంద్రబాబు ప్రజావ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రజలు ఇప్పటికే చవిచూసారు. ప్రపంచ బ్యాంకు ఏజెంటుగా, కార్పొరేట్ శక్తుల తొత్తుగా మారి, తమ సమస్యలపై ఉద్యమించిన ప్రజలపై తీవ్ర అణచివేతను సాగించాడు. జగన్ పథకాల వలన రాష్ట్రం దివాళా తీసిందని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు ఎన్నికలలో గెలుపు కోసం అవే పథకాలను మరింత పెంచి ఇస్తానని ప్రజలను వంచిస్తున్నాడనీ కేంద్రంలో వైయాస్సార్ సిపితో పోటీపడి బిజెపిని ప్రసన్నం చేసుకోడానికి పార్లమెంటులో అనేక ప్రజావ్యతిరేక విధానాలకు, చట్టాలకు మద్దతుగా ఓటు వేయించాడనీ ఇప్పుడు ఏకంగా ఫాసిస్టు ఆరెస్సెస్-బిజెపి పార్టీతో, తాడూ బొంగరం లేని జనసేన పార్టీతో కలిసి కూటమిగా ఏర్పడి ఎన్నికలలో పోటీ చేస్తున్నాడని " తాండ్ర విమర్శించారు. ఈ అవకాశవాద పొత్తులతో ఎలాగైనా రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రావాలని కలలుకంటూ, భవిష్యత్ లో రాష్ట్ర ప్రజలపై బిజెపి తన ఫాసిస్టు పాలనకు పునాదులు వేసుకోడానికి చంద్రబాబు అవకాశమిచ్చాడనీ విమర్శించారు. ఇండియా కూటమిలో నున్న కాంగ్రెస్, ఇతర పాలకవర్గ, ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రజావ్యతిరేక స్వభావం కలిగినవేననీ దేశంలో ఆరెస్సెస్-బిజెపి మనువాద పాలకులు బలపడటానికి కాంగ్రెసు అనుసరించిన విధానాలు కూడా కారణ మయ్యాయని ఆయన తన న్యూడెమోక్రసీ పార్టీ వైఖరిని స్పష్టం చేశారు. " ఇండియా కూటమి పార్టీలు ప్రజానుకూల ప్రత్యామ్నాయ ఆర్థిక, సామాజిక విధానాలు ప్రకటించడంలో విఫలమవుతున్నాయి. వీరు ఆరెస్సెస్-బిజెపి నుండి వచ్చే ఫాసిస్టు ప్రమాదాన్ని సరిగా గుర్తించకుండా కేవలం ఓట్లు, సీట్లు కోసం తగువులు పడుతున్నారనీ తద్వారా అనేకచోట్ల బిజెపి ఫాసిస్టులు గెలిచే అవకాశాలను కల్పిస్తున్నారని ప్రకాష్ అన్నారు. అందువల్ల, ఫాసిస్టు బిజెపితో పాటు, దానితో కూటమి కట్టిన టిడిపి, జనసేన పార్టీలను ఓడించమని, బిజెపితో కుమ్మక్కై ప్రజా వ్యతిరేక విధానాలు సాగించిన వైయస్సార్ సిపి పార్టీని ఎండగట్టి, తిరస్కరించమని ప్రజలకు తమ పార్టీ పిలుపునిస్తోందన్నారు. అదేవిధంగా ఫాసిస్టు వ్యతిరేక, సామ్రాజ్యవాద, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలో ముందుండే విప్లవ, ప్రజాస్వామిక, పోరాటశక్తులను బలపర్చమని న్యూడెమోక్రసీ కోరుతున్నదనీ ఆరెస్సెస్-బిజెపి మనువాద, కార్పొరేట్ ఫాసిస్టు ఎజెండాకు ప్రత్యామ్నాయంగా దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, మహిళలు, రైతులు, కూలీలు, కార్మికులు, విద్యార్థులు, యువకులు, మేధవులు, ప్రజాస్వామిక వాదులు కలిసి సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలని సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కోరుతోందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు సార జగన్, యన్.వెంకట రావు, కేశవ, నానాజీరావు మాట్లాడారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
ఎన్నికల ప్రచారంలో రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : సంక్షేమ పాలన ఎన్డీఏ ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఎన్నికల ప్రచారంలో బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. మునగ వలస, దన్నానపేట, తాళ్ళవలస, అక్కులపేట, శ్రీనివాసాచార్యులు పేట, బొబ్బిలి పేట, కలివరం, ముద్దాడ పేట,పీర్ సాహెబ్ పేట, దూసి గ్రామాలు స్థానిక నాయకుల తో తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి సమపాలలో నడిపించగల సత్తా చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు. సంపద సృష్టించి అన్ని వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేయటం చంద్రబాబు లక్ష్యమన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో జగన్ రెడ్డి భ్రష్టు పట్టించాడని దుయ్యబట్టారు. తిరిగి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించా లంటే విజన్ వున్న నాయకుడు చంద్ర బాబు నాయుడు నాయకత్వం కావాలని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసి బటన్ నొక్కానని అబద్ధపు మాటలు జగన్ రెడ్డి చెబుతున్నాడని ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవి కుమార్ విమర్శించారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నాయకత్వం అవసరమని అందుకు ఎమ్మెల్యేగా తనకు ఎంపీగా రామ్మోహన్ నాయుడుకు మీరంతా ఆదరించాలని కోరారు. తమ్మినేని చంద్రశేఖర్, మెట్ట సుజాత, వండన ఉదయ్ కుమార్, నూకరాజు,కోరుకొండ రమణమూర్తి, పొటనుర కొండయ్య,సనపల చెల్లం నాయుడు, లతో పాటు ఆయనతోపాటు గొర్రెల సూర్యం, బగాది రామినాయుడు, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, గౌరీపతి రావు, గొండు రమణమూర్తి, గురుగుబెల్లి రాజశేఖర్, తమ్మినేని అప్పలనాయుడు కార్యకర్తలు అభిమానులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఐఎఫ్ఎస్‌కు ఎంపిక అయిన 'సింగూరు'

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఇటీవల విడుదల అయిన యూపీఎస్సీ ఫలితాల లో ఐఎఫ్ఎస్ (ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్)కు సింగూరు కృష్ణ చైతన్య ఎంపిక అయ్యాడు. ఈ ఫలితాలలో ఆల్ ఇండియా 83 వ ర్యాంక్ సాధించారు. కృష్ణ చైతన్య ప్రస్తుతం ఈ పీ ఎఫ్ ఓ డిపార్ట్మెంట్ లో అకౌంట్స్ ఆఫీసర్ గా విశాఖ పట్నంలో పనిచేస్తున్నారు. కృష్ణ చైతన్య సొంత ఊరు సరుబుజ్జిలి మండ లం కూనజమ్మన్నపేట. ఇతని తండ్రి సింగూరు రంగనాయకులు ప్రభుత్వ ఉపాధ్యా యుడుగా పనిచేస్తున్నారు. తల్లి మీనా కుమారి గృహిణి. ఈయన ఎంపిక పట్ల పలువురు ఉపాధ్యాయులు పెద్దలు అభినందించారు.

పోలీసుల కవాతు

విశాలాంధ్ర - రణస్థలం : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ గోవింద రావు కోరారు. మండలంలో పిషిని, నారువ గ్రామాల్లో పోలీసులు బుధవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ఇరుపార్టీల నాయకులను కోరారు. అలాగే ఎన్నికల సమయంలో ఎవరైనా సంఘటిత కార్యక్రమాలకు పాల్పడినట్లైతే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారులు బాధ్యతగా పనిచేయాలి

- ఈవిఎమ్స్ హేండ్స్ ఆన్ ట్రైనింగ్

- ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పోలింగ్

- కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.మనజిర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారులు బాధ్యతగా పనిచేయాలి, ఎన్నికల కమీషన్ సూచనలను శత శాతం తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మనజిర్ జిలానీ సమూన్ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సెక్టోరియల్ అధికారులకు ఈవిఎమ్స్ హేండ్స్ ఆన్ ట్రైనింగ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మనజిర్ జిలానీ సమూన్ పాల్గొన్నారు. శిక్షణా తరగతులలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాలనుసారం 72 గంటలు ప్రోట్కోల్ చాలా కీలకమన్నారు. మీ మీ కేంద్రాలకు వెళ్లి ఎటువంటి సమస్యలు ఉన్న సత్వర పరిష్కారానికి చర్యలు, సమయపాలన పాటించాలన్నారు. ఎన్నికల విధులు అందరూ సమన్వయంతో నిర్వహించారు. రిసెప్షన్ సెంటర్ శివాని కాలేజీలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 17 అంశాలతో కూడిన ఫార్మేట్ ఉంటుందన్నారు. పోలింగ్ మెటీరియల్ పూర్తిస్థాయిలో తీసుకున్నది చెక్ లిస్ట్ ద్వారా పరిశీలించుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటలవరకు జరుగుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ మల్లారపు నవీన్ మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు పోలింగ్ రోజున అన్ని పోలింగ్ కేంద్రాలకు సంబంధించి రిపోర్టులను ఎన్నికల కంట్రోల్ రూమ్ కు నియమావళి ప్రకారము అందజేయాలన్నారు. ఏదైనా పోలింగ్ కేంద్రంలో సమస్యలు ఉంటే తక్షణమే స్పందించి పరిష్కరించాలన్నారు. మ్యాక్ ని ఫార్మేషన్స్ సకాలంలో నిర్వహించాలి. ప్రతి పోలింగ్ స్టేషన్ సందర్శించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పూర్తి మెటీరియల్ అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి విషయంలో క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలలో సమస్య ఉత్పన్నమైతే సెక్టోరియల్ అధికారులు తమ వద్దనున్న రిజర్వ్ పరికరములతో వాటిని భర్తీ చేయాలని తెలియజేశారు. ఈ శిక్షణా తరగతుల్లో ఈవిఎం నిర్వహణకి సంబంధిచి ప్రాక్టికల్ గా శిక్షణా అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ వెంకటేశ్వర రావు, శిక్షణ తరగతుల నోడల్ అధికారి బాలాజీ నాయుక్, మాస్టర్ ట్రైనర్ శేషగిరి, కిరణ్, ఎన్ఐసి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో వైసీపీ ప్రచారం

విశాలాంధ్ర - కొత్తూరు : పాతపట్నం వైసిపి అభ్యర్థి ఎంఎల్‌ఏ రెడ్డి శాంతి గెలుపునకు స్థానిక వైసిపి నాయకులు ఏ.ఎం.సి మాజీ చైర్మెన్ గోగుల మాధవి వరప్రసాద్ నాయుడు సర్పంచ్ పడాల కృష్ణవేణి ప్రతినిధి పడాల లక్ష్మణరావుల ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రచారం జరిపారు.

పొందూరులో దద్దరిల్లిన టీడీపీ శంఖారావం

విశాలాంధ్ర - పొందూరు : మండల కేంద్రం పొందూరు తెలుగు తమ్ముళ్లు నిర్వహించి శంఖారావం ఇంటింటా ఘనంగా నిర్వహించారు. మండల టౌన్ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి శ్రీరంగ నాయకులు(రంగా), మండల పార్టీ అధ్యక్షులు చిగిలి పల్లి రామ్మోహన్రావు ఆధ్వర్యంలో పురవీధుల్లో భారీ ఎత్తున పార్టీ అభిమానులతో ఇంటింటా ప్రజా క్షేమాలను తెలుసుకుంటూ తనదైన శైలిలో సర్కారు అరాచక పాలనను అవినీతి అక్రమాలను విపులంగా వివరిస్తూ వీడ మరిచి తెలియజేశారు. చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల కొందరికి అందించాలనే దృక్పథంతో పాటు చేసిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. దేశం అధికారం లోకి వస్తే పేదరిక నిర్మూలనే ధ్యేయంగా చేస్తామని అందుకు ప్రజలంతా సైకిల్ గుర్తుపై ఓటేసి జగమెరిగిన స్నేహబంధు, ప్రజల మనిషి, కూన రవికుమార్ కుఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీఅనకాపల్లి వాణి, మండల టిఎన్టియుసి అధ్యక్షులుమొకర సత్య నారాయణ, అనకాపల్లి భవాని, చింతకాయల బండారి, పద్మనాభం, రైతు నాయకులు అనకాపల్లి రామారావు,కొండల రాజారావు,అనకాపల్లి కృష్ణాలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

రిసెప్షన్ సెంటర్ కీలకం

- కేటాయించిన రూట్ల ద్వారా పార్కింగ్ వద్దకే వాహనాలు చేరుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : కేటాయించిన రూట్ల ద్వారా పార్కింగ్ వద్దకే వాహనాలు చేరుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ అధికారులను ఆదేశించారు. బుధవారం శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్ వద్ద వహించాల్సిన జాగ్రత్తలు పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ అనంతరం ఈవిఎంలు ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన స్ట్రాంగ్ రూంలకు ఈవిఎంలను బస్సులు జాగ్రత్తగా తీసుకొని వెల్లేటట్లు సెక్టోరియల్ అధికారులు చూడాలన్నారు. స్ట్రాంగ్ రూంలో ఈవిఎంలు భద్ర పరచాలన్నారు. ఎక్కడికక్కడ సైనేజ్ బోర్డులు, లైటింగ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. రిటర్నింగ్ అధికారులు కౌంట్ చేసుకొని అన్ని వాహనాలు సులువుగా వచ్చేటట్లు చూడాలన్నారు. ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. పలు శాఖలకు సంబంధించి ఏర్పాట్లుపై ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ స్టాల్స్ ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. ఇబ్బందులు పడకుండా సైనేజస్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎపిసి జయ ప్రకాష్ వివరించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఇంటర్ నెట్, తదితర ఏర్పాట్లపై చల్లా ఓబులేసు వివరించారు. పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ గూర్చి అదనపు ఎస్పీ ప్రేమ్ కాజల్ వివరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ మాట్లాడుతూ ఆయా నియోజకవర్గాలకు సంబంధించి సైనేజస్ ఏర్పాటు చేస్తామన్నారు. జాగ్రత్తగా చూసుకుని వాహనాలు ఆయా నియోజక వర్గాలకు చేరుకోవాలని తెలిపారు. లోపలికి ప్రవేశము, వెలుపలికి వెళ్లే రూట్లను ముందుగానే చూసుకోవాలని చెప్పారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తమీమా అన్సారియా మాట్లాడుతూ అందరూ అధికారులు సమన్వయంతో పని చేసిన నాడే విజయవంతంగా జరుగుతుందన్నారు. ఎవరికి కేటాయించిన విధులు వారు నిర్వహించాలని తెలిపారు. చేయాల్సిన ప్రతీ పనిని తయారు చేసుకొని ఒక్కొక్క పని పూర్తి చేయాలన్నారు. స్టార్టింగ్ పాయింట్ నుండి ఎన్డింగ్ పాయింట్ వరకు సైనేజస్ ఉంటాయన్నారు. పార్కింగ్ ఏరియా వద్ద, పార్కింగ్ ప్రక్కన మరుగుదొడ్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎప్పటికప్పుడు శుభ్రం చేసేందుకు పారిశుధ్య కార్మికులు ఉంటారని చెప్పారు. తాగునీరు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో టెక్కలి రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, రిటర్నింగ్ అధికారులు డాక్టర్ భరత నాయక్, సి.హెచ్. రంగయ్య, రామ్మోహన్, తదితర రిటర్నింగ్ అధికారులు, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాళింగ సామాజిక వర్గం జగన్మోహన్‌రెడ్డి వెంటే..!

- బీసీల పక్షపాతి జగన్మోహన్ రెడ్డి

- ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలి

- కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దుంపల రామారావు

విశాలాంధ్ర - అరసవల్లి : కాలింగ సామాజిక వర్గా ప్రజలంతా సీఎం జగన్మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దుంపల రామారావు అన్నారు. నగరంలోని ఓ హెటల్లో బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరిగానే జిల్లాలో కాలింగ సామాజిక వర్గం బలాన్ని గుర్తించి జిల్లాలో ప్రస్తుతం ఒక ఎంపీ, ముగ్గురు ఎమ్మెల్యే అభ్యర్థులకు పోటీ చేసే అవకాశం కల్పించాలని తెలిపారు. 2019లో మూడు ఎమ్మె ల్యేలు, ఒక ఎంపీ ప్రకటించినప్పటికీ స్వల్ప తేడాతో ఓడినప్పటికీ, ఒకరికి ఎమ్మె ల్సీగా, ఒకరు జిల్లా పరిషత్ చైర్పర్సన్‌గా, ఒకరికి రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం పట్ల కాలింగులకి జగన్మోహన్ రెడ్డి అందించిన గౌరవంగా భావిసు న్నామన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తమ్మినేని సీతారామ్‌ను స్పీకర్‌గా నియమించి అత్యున్న తమైన పదవిని అందించి తమ సామాజిక వర్గానికి గౌరవించారని తెలిపారు. అదేవిధంగా కాలింగ సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి జిల్లాలో చైర్మన్‌ను నియమించడం గొప్ప విషయం అన్నారు. బీసీ కులాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప దార్శనీకుడు జగన్మోహన్ రెడ్డి అని పేర్కొ న్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు రాజ్యాధికారంలో ఎంత ప్రాధాన్యం కల్పించి సామాజిక న్యాయానికి నిజమైన నిదర్శనం తెలిపిన గొప్ప పాలనా దక్షుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఇటీవల రాజ్యసభ, ఎమ్మెల్సీ స్థానాల్లో నియమించిన అభ్యర్థులే అందుకు తార్కానమని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీలకు పెద్దపీట వేసి బీసీల భావజాలానికి, అభివృద్ధికి పాటుపడిన మహెూన్నత వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. మేనిఫెస్టోను ఒక భగవద్గీతగా, బైబిల్‌గా, ఖురాన్‌గా భావించి 99 శాతం హామీలను అమలు చేసిన గొప్ప మానవతావాది జగన్మోహన్‌రెడ్డి అని వివరిం చారు. జిల్లాలోని ప్రజలంతా జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచి వైసిపిని గెలిపించు కోవాలని కోరారు. సర్పంచులు బాడన కృష్ణారావు, పప్పల రాధాకృష్ణ మాట్లాడుతూ మీ ఇంటికి మంచి జరిగితేనే ఓటు వేయండి అని చెప్పిన గొప్ప దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. రాష్ట్రంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేసి ప్రతి పేదవాడి ఇంటికి విద్యను వైద్యాన్ని అందించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. పేదలకు, పెత్తందారులకు జరుగుతున్న ఈ సమరంలో పేదలంతా జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని మురళి, తమ్మినేని వాసుదేవరావు, బొడ్డేపల్లి గంగాధర్, గురుగుబిల్లి లక్ష్మణరావు, మొదలవలస పాపారావు, గురుగుబెల్లి కృష్ణారావు, కూన సత్తిబాబు, దుంపల గోవిందరావు, కూన అమ్మి నాయుడు, బొడ్డేపల్లి నాగేశ్వరరావు, బొడ్డేపల్లి రమణ, సింగూరు సూర్యనారాయణ, పైడి నాగభూషణం, బాడన సునీల్, గురుగుబెల్లి అసిరి నాయుడు, గురుగుబెల్లి శేఖర్, మెట్ట శ్యామలరావు, సింగూరు చంద్రమణి, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు నేడు చివరి అవకాశం

జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులకి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు నేడు చివరి అవకాశాన్ని కల్పిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. గడిచిన నాలుగు రోజులుగా జిల్లాలో 41,225 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఆయా ఫెసిలియేషన్ సెంటర్లలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇంకా ఓటు హక్కు వినియోగించుకొని ఉద్యోగులు గురువారం ఒక్కరోజు చివరి అవకాశంగా తమ బాధ్యతగా ఓటు హక్కును వినియో గించుకోవాలని కోరారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఖచ్చితంగా వినియోగించు కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పిఒ, ఎపిఒ, ఓపిఓ,, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, సెక్టార్ అధికారులు, మైక్రో అబ్జర్వర్, కంట్రోల్ రూమ్ సిబ్బంది, డ్రైవర్సు, వీడియో గ్రాఫర్లు, పోలీసు సిబ్బంది, వెబ్ కాస్టింగ్ చేయువారు తదితర ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది వివిధ ఏ కారణాల చేతనైనా తమ ఓటు హక్కు వినియోగించుకోలేక పోయినట్లయితే వారు గురు వారం సాయంత్రం ఐదు గంటల వరకు ఓటు హక్కు వినియోగిం చుకునే అవకాశాన్ని కల్పించామని కలెక్టర్ పేర్కొన్నారు.

మేమంతా జగన్ వెంటే.....

విశాలాంధ్ర - అరసవల్లి : వాహన మిత్ర ద్వారా తమకు ప్రతి ఏడాది పదివేల రూపాయలు అందించి మా జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం జగన్మోహన్ రెడ్డి వెంటే మేమంతా ఉంటామని హయాతినగరానికి చెందిన ఆటో యజమానులు తెలిపారు. హయాతి నగరం మెయిన్ రోడ్డు వద్ద డివిజన్ ఇంచార్జ్ చీమల తారకేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఆటో యజమానులు ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆటో యజమానులంతా ఆర్థిక ఇబ్బందులు పడేవాళ్ళమని, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మాకు ప్రతి ఏడాది రూ. పదివేలు అందించి ఆదుకున్న గొప్ప మానవతావాది అని పేర్కొన్నారు. మరలా జగనన్న ప్రభుత్వం వచ్చేందుకు తామంతా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన ప్రసాదరావు గెలుపే లక్ష్యంగా తామంతా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జిలు దూసి నాగేశ్వరరావు, యడ్ల వెంకట్, కనపల తేజ, సీపాన రామారావు, జోగారావు, సత్తి, రాజేష్, రాజా పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వరరావుకు అండగా ఉంటామంటూ నిలిచిన గ్రామాలు

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి జై భారత్ నేషనల్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావు స్వగ్రామమైన సూరాడవానిపేట, మేఘవరం, గుడ్డుమీదపేట, చొక్రవానిపేట, మత్యలేషం మరువాడ, మరువాడ, దిబ్బలుమరువాడ, చిన్న మరువాడ గ్రామాల్లో అడుగడుగున మంగళహారతులు నీరాజ నాలతో స్వాగతం పలుకుతున్నారు. బుధవారము సాయంత్రం ప్రారంభించిన ఎన్నికల ప్రచారం 9:00 కావస్తున్న గ్రామాల్లో యువకులు, విద్యావంతులు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున తన వెంట ఉండి స్వాగతం పలుకుతూ, తిలకాలు దిద్దుతున్నారు. ఈ సందర్భంగా జై భారత్ నేషనల్ పార్టీ టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావు మాట్లాడుతూ నా జన్మస్థలమైన సూరాడవానిపేట గ్రామంతో పాటు సుమారు ఇరవై గ్రామాలకు చెందిన పరిసర గ్రామాల్లో ఉన్న బంధువులు స్నేహితులు కుటుంబ సభ్యులు విద్యావంతులు ఆదరణ నా జన్మలో మర్చిపోలేని ఇటువంటి నీరాజనం ఆదరణ ఇస్తున్న ప్రజలందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. అలాగే జై భారత్ నేషనల్ పార్టీ మాజీ సిబిసిఐడి డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ ఐపిఎస్ ప్రజలందరికీ చట్టపరమైన న్యాయ పరమైన సంక్షేమాన్ని ఇచ్చేందుకే పార్టీని స్థాపించారని, అటువంటి పార్టీకి సంబంధించి ఈ రాష్ట్రంలో చాలా చోట్ల ఎంపి, ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని ఆయన అన్నారు. మీరందరూ నన్ను ఆదరించి పోలింగ్ రోజున జై భారత్ నేషనల్ పార్టీ గుర్తు అయిన బ్యాటరీ టార్చర్ పై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయనతోపాటు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు విద్యావంతులు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

పొందూరు పుడమిపై తమ్మినేనికి జన నిరాజనం

విశాలాంధ్ర - పొందూరు : ఆమదాల వలస నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి స్పీకర్ తమ్మినేని సీతారాం బుధవారం మండల కేంద్రమైన పొందూరు పుడమిపై సీతయ్య రోడ్ షోకుజననిరాజనం పలికారు.ఎన్నికల ప్రచార జాత ప్రజా ఉద్యమంగా మారింది.వేలాదిమంది వైసీపీ కార్యకర్తలు అభిమానులు మహిళలు వైసీపీ జెండాలు చేత బుని దిక్కులు పిక్కటిల్లేలా ఓరెత్తిన నినాదాలతో పురవీధుల్లో కదం తొక్కారు. ఎన్నికల ప్రచార ర్యాలీ ముందు భాగంలో తీన్మార్ ధ్వానులు దద్దరిల్లగా, ఆడపిల్లల కోలాటంతో వైసీపీ డీజే పాటలకు నాట్యం చేస్తూ , పురవీధుల్లో ప్రజలకు ఆకట్టుకుంది. దారి పొడుగునా జగన్మోహన్ రెడ్డి నాయకత్వానికి జై జై పలుకుతూ పోరెత్తించారు. పురవీధుల్లో మహిళలు నుదుటి తిలకం దుద్ది మంగళహారతులతో ఘనస్వాగతం లభించింది. చీకటి పడుతున్న జనం తమ్మినేని రోడ్ షోలో కదం తొక్కుతూ కదిలి వెళ్లారు. అసంతృప్తుల సహితం సీతన్న గెలిపి ధ్యేయంగా ఓ గొప్ప వ్యూహంగా కదలి రావడం తనదైన శైలిలో ప్రజలకు ఆకట్టుకున్నట్లు కనిపించింది. రోడ్ షోలో పొందూరు మండల అభివృద్ధిని వివరిస్తూ విద్య వైద్యం సేద్యానికి పెద్ద పీట వేస్తున్న తీరును వివరిస్తూ సమగ్రమైన ఆలోచన పటిష్టవ్యూహాలు అమలతో అసంతృప్తి వర్గాన్నిఏకం చేసిన కదలికలు కనిపించడంతో పురవీధుల్లో అనుముఖ్యమైన స్పందన పెరిగింది. విద్యా హబుగా మార్చామని, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధితో సాగాల%శీ%టే జగన్ ముఖ్యమంత్రి కావాలి, ప్రభుత్వ పథకాలు ప్రజల చెంతకు చేరాలంటే జగన్ రావాలంటూ,వాలంటరీ వ్యవస్థతో ఇంటి ముందుకు పథకాలు అందరి చెంతకు చేర్చే సర్కారు జగనన్నతోనే సాధ్యమని రోడ్ షోలో ప్రజలకు విపులంగా విడమర్చి వివరించారు. కులం లేదు మతం లేదు పార్టీలు ఏవైనా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీని గెలిపించాలని వారు కోరారు. ముందుగా స్థానిక రామ్మోహన్ నగర కాలనీకి చెందిన వారితో పాటు పొందూరు గ్రామానికి చెందిన కొన్న సత్తిబాబు అనుచర బృందం సుమారు 100 కుటుంబాలు తమ్మినేని సీతారాం చేతుల మీదుగా వైయస్సార్ కండువాలను కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తమ్మినేనికి మార్కెట్ ఆవరణలో గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలోపొందూరువైసిపి మండల పార్టీ అధ్యక్షులుపప్పల రమేష్ కుమార్, టౌన్ వైసీపీ అధ్యక్షులుగాడు నాగరాజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మి, పొందూరు పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాడాన సునీల్ కుమార్, పొందూరు మేజర పంచాయితీ ఉప సర్పంచ్ అనకాపల్లి గోవిందరావు, మండల నలుమూల నుండి కదిలి వచ్చిన సర్పంచులు ఎంపీటీసీలు అభిమానులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

వైసీపీలో 16 కుటుంబాలు చేరిక

పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే ప్రియా సాయిరాజ్

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ క్యాంప్ కార్యాలయం బల్లి పుట్టుగలో సోంపేట మండలం,బారువ మేజర్ పంచాయతీ గ్రామానికి చెందిన షణ్ముఖ రావు, రమేష్, వంశి, సోమేశ్, పోలయ్య,చింటు హేమంతు తోపాటు సుమారు 16 మంది కుటుంబాలు వైసీపీ లో చేరారు.వీరికి మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ మేరకు బుధవారం సోంపేట మండలంలోని బారువా మేజర్ పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వైసీపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీ లో చేరినవారు మాట్లాడుతూ అమ్మవడి,ఫీజు రియంబర్స్మెంట్,మహిళా రుణాలు మాఫీ,రైతు భరోసా,వైయస్సార్ చేయూత,వాహన మిత్ర, రైతులకు గిట్టుబాటు ధర లాంటి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ మాట్లాడుతూ వైసిపి పార్టీ గెలుపు నాకు కృషి చేయాలనీ,శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం ఇచ్చాపురం నియోజకవర్గాన్ని గెలిచి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కి బహుమతి గా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగ సెక్రెటరి దున్న అశోక్, ఎంపీటీసీ ప్రతినిదులు బుజ్జి, చంద్రశేఖర్, మెరుగు శ్రీను, గొర్రెల శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎమ్మెల్యే దంపతుల ప్రచారం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : బుధవారం మండలం, మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ ప్రచార హోరు సాగింది. ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ బెందాళం అశోక్, నీలోత్పలు చెరొ ప్రక్క ప్రజలతో మమేకం అవుతు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ క్యేడర్‌తో కలిసి నిర్వహించారు. మండలంలో పాయితారి, కీర్తిపురం, కొళిగాం పంచాయితీల పరిధిలో ఎమ్మెల్యే పర్యటించి ప్రజల వద్ద ఓట్లను అభ్యర్థించారు. మున్సిపాలిటీలో మెయిన్‌రోడ్డు, మార్కెట్, 7,8వార్డుల పరిధిలో ఉత్సాహంగా ఎమ్మెల్యే సతీమణి నీలోత్పల ప్రచారాన్ని నిర్వహించి ప్రతీ ఓటరును కలిసి 'సైకిల్'గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగుతుందని, ప్రజలను భయోత్పాతానికి గురి చేసి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఉప్పల వీధిలో మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతు గతంలో చంద్రబాబు పాలనలో అందిన పథకాలను తుంగలో త్రొక్కి, ఇచ్చిన హామీలు నెరవేర్చ లేకుండా, పక్షపాత ధోరణితో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, పెరిగిన ధరలు భారాన్ని మోపాయని, కుటుంభ నిర్వాహణ కష్టంగా మారిన తీరును మహిళలు గమనించి ఓట్లు వేయాలని అన్నారు. సూపర్ సిక్స్ ద్వారా అందివ్వనున్న లబ్ధిని వివరిస్తూ, ప్రజా సంక్షేమాన్ని క్రమ బద్ధంగా అమలు చేసే కూటమికి రాష్ట్రంలో అధికారం కల్పించాలని, నిత్యం ప్రజలతోనే ఉండే తన భర్తకు మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసారు. ప్రజల ఋణాన్ని మర్చిపోమని, ప్రతీ కష్టంలో తోడుంటామని ఈ సందర్భంగా అన్నారు. ఆమెతో పాటు పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కాళ్ళ ధర్మారావు, నందిక జానకిరావు, ఉపాధ్యక్షుడు నాగరాజ్ పాత్రో, కార్యనిర్వాహక కార్యదర్శి బత్తిన క్రిష్ణయ్య, కౌన్సిలర్లు ఆశి లీలారాణి, కాళ్ళ దిలీప్, గేదెల శేఖర్,నారాయణ బెహరా, జిల్లా ప్రొఫెషనల్ వింగ్ కన్వీనర్ పూనా సంతోష్, రంగాల శ్రీను, కాయ శ్రీను, రాహుల్ సాహు, ఎన్.కోటి, ఆర్. జానకిరావు, సుభాష్ రౌళొ, బుగత జగన్ తదితరులు పాల్గొన్నారు.